ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గత 12 ఏళ్లలో భారతదేశంలోని నగరాలకు, గ్రామాలకు మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. ఐరాస 81వ ఉన్నత స్థాయి సమావేశాల్లో పాల్గొంటున్న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈరోజు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.

3. నీటి సంరక్షణ పౌరులు , ప్రభుత్వము , పరిశ్రమ , తదితర భాగస్వాముల ఉమ్మడి బాధ్యత అని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అన్నారు.

4. జపాన్ లో జరుగుతున్న ఏషియన్ గేమ్స్ లో పతకాల పట్టికలో రెండు బంగారు , తొమ్మిది రజత, 12 కాంస్య పతకాలతో భారత్ 23 స్థానానికి చేరింది.

PM-JAN SEVA

గత 12 ఏళ్లలో భారతదేశంలోని నగరాలకు, గ్రామాలకు మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. నేడు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడగా , దేశంలోని మహిళల్లో స్వావలంభన కూడా పెరిగింద ని, ఆర్థిక, సాధికారత భారతీయ మహిళల సొంతమవుతోందని అన్నారు. సేవా సంకల్ప్ అభియాన్ కింద వారణాసి నుంచి వా డ్ నగర్ వరకు యాత్ర చేస్తున్న సేవా యాత్రికులతో వర్చువల్‌గా జరిపిన సంభాషణలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. తన జీవితాన్ని తీర్చిదిద్దిన విలువలను వడ్నగర్ అందించగా , కాశీ ఆ విలువలకు సేవ అనే అసంఖ్యాకమైన రంగులను అద్దిందని ప్రధానమంత్రి అన్నారు. యువత

కూడా సేవ అనే అనేక రంగులతో ఈ యాత్రను సుసంపన్నం చేస్తున్నందుకు ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రితో మాటామంతీ సందర్భంగా సేవా యాత్రీకులు తమ అనుభవాలను, అనుభూతులను పంచుకున్నారు. ఈ అనుభవాలను డైరీలలో నిక్షిప్తం చేసుకోవాలని ప్రధాని వారికి సూచించారు

NSD

MEA SEAFARERS

ఐరాస 81వ ఉన్నత స్థాయి సమావేశాల్లో పాల్గొం టున్న భారత ప్రతినిధి బృందానికి జైశంకర్ నాయకత్వం వహిస్తున్నారు . ఈరోజు మంత్రి ఉన్నత స్థాయి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. సదస్సు నేపథ్యంలో జైశంకర్ ఇప్పటికే పలు బహుముఖ ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు . గల్ఫ్, రెడ్ సీ, బ్లాక్ సీ లో తిరుగాడే నౌకా వాణి జ్య ఓడలపై , నావికులపై ఇటీవల కాలంలో వరుస దాడులు జరుగుతుండడం పట్ల విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలు చెదురుమదురు స్థాయి నుంచి నిత్య కృత్యాలుగా మారాయని న్యూయార్క్ లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ 81వ సదస్సు, "గ్రూప్ ఆఫ్ ఫ్రెండ్స్ ఆన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ షిప్పింగ్ అండ్ సీఫేరర్స్ " ప్రారంభ సదస్సులో చెప్పారు. నౌకా వాణిజ్య భద్రతను పెంపొందించేందుకు భారత్ , లైబీరియాతో కలిసి పని చేయనుందని ఈ సందర్భంగా జై శంకర్ చెప్పారు.

బైట్ ... జైశంకర్

NSD

JAISHANKAR-UN-REFORMS

ఐక్యరాజ్యసమితి సంస్కరణలో ఎంత మాత్రం పురోగతి లేకపోవడంపై విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ జై శంకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. Ruptures and Ramparts -building bridges for a changing world పేరిట న్యూయార్క్ ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ మంత్రుల సమావేశంలో విదేశాంగ మంత్రి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలను ప్రతిబింబించేలా ఐరాస మారవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సంస్థ ప్రవేశపెట్టే సంస్కరణలను

బలపరచకుండా వ్యతిరేకత తెలిపే వారు సంస్థను వినియోగించుకోవడంలో అర్థం లేదని అన్నారు. ఏకాభిప్రాయం ద్వారానే సంస్కరణలు సాధ్యమన్న వాదనను జైశంకర్ తోసిపిచ్చారు. ప్రజాస్వామి పద్ధతిలో తీసుకుని నిర్ణయాలతో పోలుస్తూ , దేశాలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించాలని తదనంతరం ఓటింగ్ ద్వారా నిర్ణయాలను తీసుకోవాలని చెప్పారు. అర్థవంతమైన సంస్కరణలకు స్పష్టమైన ముసాయిదా అవసరమని అన్నారు. 1945లో 15 సభ్యు లతో ఏర్పాటైన భద్రతా మండలి నేటి భౌగోళిక రాజకీయ వాస్తవాలను దీటుగా ప్రతిబింబించడం లేదని భారత్ ఎప్పటి నుంచో వాదిస్తోంది, ఇందుకోసం శాశ్వత తాత్కాలిక సభ్యుల సంఖ్యను పెంచాలని చెబుతూ వస్తోంది.

NSD

NEPAL PM-UNGA SPEECH

ఇటీవల హిమాలయ ప్రాంతాల్లో మెరుపు వరదలు సృష్టించిన విధ్వంసం నేపథ్యంలో హిమాలయన్ క్లైమేట్ రీజినియన్స్ మెకానిజం పేరిట నేపాల్ భారత్ చైనా దేశాలు హిమాలయ ప్రాంత భద్రతకు సంబంధించి కార్యాచరణ రూపొందించాలని నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా అన్నారు. సున్నితమైన హిమాలయ పర్యావరణాన్ని వా తావరణ మార్పులు విపరీతంగా ప్రభావితం చేస్తున్నాయని , ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ 81వ సమావేశంలో నిన్న రాత్రి ప్రసంగించిన నేపాల్ ప్రధాని అన్నారు. సాటిలైట్ డేటా మార్పిడి , సాంకేతిక సమాచారం వినిమయం, ముందస్తు హెచ్చరికలు వంటివి ఈ మూడు దేశాలు పంచుకోవాలని కోరారు. వరదల విలయం నేపథ్యంలో నేపాల్ దేశానికి సహాయం చేసిన భారత్ సహా అనేక దేశాలకు ఈ సందర్భంగా షా ధన్యవాదాలు తెలియజేశారు.

NSD

PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకుంటారు. నెలవారీగా ప్రసారమయ్యే ఈ కార్యక్రమంలో ఇది 138 వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్‌లో, న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. అలాగే, ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పీఎంఒ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ప్రధానమంత్రి హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే ప్రాంతీయ భాషల్లో అనువాదం ప్రసారమవుతుంది.

NSD

CR PATIL WATER WEEK

నీటి సంరక్షణ పౌరులు, ప్రభుత్వము, పరిశ్రమ, తదితర భాగస్వాముల ఉమ్మడి బాధ్యత అని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పా టిల్ అన్నారు. న్యూఢిల్లీలో నిన్న ముగిసిన తొమ్మిదవ భారత అంతర్జాతీయ నీటి వారోత్సవంలో మంత్రి ప్రసంగించారు. జ ల సమస్యలను పరిష్కరించేందుకు దేశాల మధ్య , సంస్థల మధ్య సహకారం ఎంతైనా అవసరమని అన్నారు. క్షేత్రస్థాయికి పరిశోధన అభివృద్ధి ఫలితాలు చేరేందుకు వాటి అమలు తీరు కీలకమని మంత్రి చెప్పారు. జల్ జీవన్ మిషన్ , నమామి గంగే స్వచ్ఛ భారత్ మిషన్ జలసంచై ప్రభుత్వ పథకాల విజయవంతం అయ్యేందుకు జన భాగీ దారి ఎంతో ముఖ్యమని మంత్రి అన్నారు. నీటి సంరక్షణ భవిష్యత్తు అవసరాలను అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి చెప్పారు.

Byte ... సీఆర్ పాటిల్

కార్యక్రమంలో పాల్గొన్న జల శక్తి శాఖ సహాయ మంత్రి వి సోమన్న , నీటి సంరక్షణ పథకాలు కుటుంబాలకు పరిశుద్ధమైన సురక్షితమైన తాగునీటిని అందించడంలో కీలకమని , ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ ద్వారా కోట్లాది గ్రామీణ భారతీయులకు పరిశుభ్రమైన నీరు అందుతోందని చెప్పారు. మరొక సహాయ మంత్రి రాజు భూషణ్ చౌదరి మాట్లాడుతూ ...

అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యసాధనలో సమర్ధవంతమైన సురక్షితమైన , సుస్థిరమైన నీటి వ్యవస్థలు అత్యవసరమని చెప్పారు.

NSD

HOME-MINISTRY---AFSPA

కేంద్రం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌లలోని కల్లోలిత ప్రాంతాల్లో సాయుధ దళాల (ప్రత్యేక అధికారాల) చట్టాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించింది. నిర్ణయం అక్టోబర్ 1వ నుంచి అమల్లోకి వస్తుంది. మణిపూర్‌లో , 13 పోలీస్ స్టేషన్ల పరిధిలోనీ ప్రాంతాలను మినహాయించి, రాష్ట్ర వ్యాప్తంగా AFSPAను విస్తరించింది. నాగాలాండ్‌లో , తొమ్మిది జిల్లాల్లో **AFSPA** ను విస్తరించారు. ఈ జిల్లాలు దిమాపూర్, నియులాండ్, చుమౌకెడిమా, మోన్ తదితర జిల్లాల్లో విస్తరించారు. ఇక అరుణాచల్ ప్రదేశ్‌లో తిరప్, చాంగ్లాంగ్ లాంగ్డింగ్ జిల్లాలు , అస్సాం సరిహద్దులో ఉన్న నంసాయ్ జిల్లాలోని నంసాయ్ , మహదేవ్‌పూర్, చౌకమ్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో AFSPAను విస్తరిస్తారు.

NSD

IRAN HORMUZ

అమెరికా తనకి వ్యతిరేకంగా విధించిన ఆంక్షల ఎత్తివేత , తమ ఓడరేవుల బహిష్కారం నిలుపుదల, కాల్పుల విరమణ తదితర చర్యలు చేపడితే హార్మోస్ జల సంధిని తిరిగి తెరిచేందుకు తమ అ ణు కార్యక్రమం గురించి చర్చించేందుకు , వారం రోజుల కార్యక్రమానికి సిద్ధమని ఇరాన్ ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వెలుపల విలేకరులతో మాట్లాడిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అ రాగ్చీ, అమెరికా తమ ప్రతిపాదనను అంగీకరించిన వెంటనే ఏడు రోజుల గడువు మొదలవుతుందని చెప్పారు. కాగా, మధ్యవర్తులతో ఇరాన్ ప్రతిపాదన గురించి సకారాత్మక చర్చలు జరుపుతున్నామని అమెరికా వెల్లడించింది. మరోవైపు, సౌదీ అరేబియా మాత్రం తాజా పరిణామాలు ఆశాజనకంగా లేవని స్పందించింది.

NSD

ASIAN GAMES

జపాన్ లో కొనసాగుతున్న ఏషియన్ గేమ్స్ లో పతకాల పట్టికలో రెండు బంగారు , తొమ్మిది రజత, 12 కాంస్య పతకాలతో భారత్ సంఖ్య 23 కు చేరింది. పదివేల మీటర్ల పరుగు పందెంలో భారత రన్నర్ గుల్వీర్ సింగ్ రజత ప తకాన్ని సొంతం చేసుకున్నారు. మహిళల పోల్ వాల్ట్ ఈవెంట్లో మన క్రీడాకారిణి బరనిక ఎలాంగోవన్ కాంస్య ప తకాన్ని సొంతం చేసుకున్నారు . మహిళల షాట్ పుట్ లో మన్ ప్రీత్ కౌర్ కూడా కాంస్యాన్ని దక్కించుకున్నారు. కబడ్డీలో మన పురుషులు, మహిళల టీంలు ఫైన ల్స్ కు చేరుకున్నాయి. అటు స్క్వాష్ ప్లేయర్స్ కూడా పతకాలను ఖరారు చేసుకున్నారు. జోష్ణ చిన్నప్ప , వేలవన్ సెంథిల్ కుమార్ మిక్స్ డబుల్ సెమి ఫైనల్స్ కు చేరుకోగా, అనాహ్ థ్ సింగ్ , అభయ్ సింగ్ సింగిల్స్ క్వాటర్ ఫైనల్స్ కు చేరుకున్నారు.

NSD

CHESS-OLYMPIAD

ఉజ్బెకిస్తాన్ సమర్ఖండ్లో జరుగుతున్న ఫిడే చెస్ ఒలంపియాడ్ లో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేష్, జర్మనీ ఆటగాడిపై 2.5 - 1.5 పాయింట్ల తేడాతో గెలిచి పోటీలో భారత్ ను రెండవ స్థానానికి తీసుకువెళ్లారు. దాంతో ఉజ్బెకిస్తాన్ తో టైటిల్ పోరు సులభంగా మారే అవకాశం ఉంది. ప్రగ్గానంద , అర్జున్ ఎరిగైసి , నిహాల్ సరీన్ ల మ్యాచ్లు డ్రాగా ముగియగా , మహిళల విభాగంలో బి సవితా శ్రీ వరస ఏడు విజయాల జోరుకు తెరపడింది. కోనేరు హంపి ఉజ్బెక్ క్రీడాకారిణి చేతిలో ఓటమి చవిచూడగా, దివ్య దేశముఖ్, వెంటిక అగర్వాల్ తమ తమ పోటీల్లో గెలిచి భారత్కు 3-1 ఆధిపత్యాన్ని కట్టబెట్టారు.

NSD

LABOUR CODES - WORKERS

జన్ సేవా సే దేశ సేవా అనే సూత్రం ప్రాతిపదికగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజాసేవలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. సేవ సుపరిపాలన లక్ష్యాలుగా అంకితభావంతో 2047 నాటికి వికసిత్ భా రత్ అన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం శ్రమిస్తోంది. సమ్మిళిత అభివృద్ధి

సాంఘిక సాధికారతల ద్వారా ప్రజల జీవితాల్లో ఈ విధానం సకారాత్మక మార్పుకు కారణం అవుతుంది. సేవ లక్షంగా ప్రభుత్వం ప్రతి రంగంలోనూ చేస్తున్న కృషిని దగ్గరగా పరిశీలించే సిరీస్లో భాగంగా ఈరోజు కార్మిక చట్టాల గురించి తెలుసుకుందాం.

సేవయే పరమావధిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం సమాజంలోని ప్రతి ఒక్కరికి న్యాయం అందించాలన్న దీక్షతో పనిచేస్తోంది. కొత్త కార్మిక చట్టాలు ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను క్రమబద్ధీకరించి మరింత స్పష్టత, సుస్థిరత, సమతుల్యతల సాధన కోసం వాటిని ఆధునీకరించి, 4 కొత్త లేబర్ కోడ్స్‌గా అమల్లోకి తెచ్చింది. వేతనాలకు సంబంధించిన కొత్త కోడ్ కార్మికులకు సకాలంలో చెల్లింపులకు భరోసా కల్పిస్తుంది. ఇక పారిశ్రామిక సంబంధాల కోడ్ వివాదాల సులభతర పరిష్కారం, నియామకల్లో సౌలభ్యాలకు సంబంధించింది. సామాజిక భద్రత కోడ్ గిగ్ వర్కర్లు, ప్లాట్ఫారం వర్కర్లు, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికులకు సామాజిక భద్రతను విస్తరిస్తుంది. పని ప్రదేశాల్లో భద్రత , ఆరోగ్యాలకు సంబంధించిన కోడ్ కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిందనీ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ తెలియజేస్తోంది.

NSD

PM- JAN SEVA

Prime Minister Narendra Modi has said that Viksit Bharat can be realized only with the contribution and participation of everyone. Mr Modi made these remarks during a virtual interaction today with Seva Yatris travelling on the Yatra from Varanasi to Vadnagar under Seva Sankalp Abhiyan. Mr Modi highlighted that Vadnagar gave him the values that shaped his life, while Kashi added countless colours of service to those values. He expressed happiness that young people are also enriching this journey with the many colours of service. The Prime Minister said that over the past 12 years, the gap between cities and villages in India has narrowed significantly. Today, infrastructure in villages has improved considerably, while self-reliance among the women of the country has also increased. During the interaction these yatris shared their experiences with the Prime Minister. Mr Modi also urged the yatris to maintain a diary and record their experiences during the Yatra.

SJ::SUMIT MP-I 26.09.2026

CR PATIL- WATER WEEK

Jal Shakti Minister CR Patil has said that water security is the shared responsibility of all stakeholders, including citizens, government and industry. The Minister was addressing the valedictory session of 9th India International Water Week 2026 in New Delhi yesterday. Mr Patil highlighted the importance of public participation in water conservation. He said that challenges related to water can only be resolved through cooperation between countries and institutions. He also stressed that the benefits of research and development and innovation in the sector must be implemented in a manner such that it reaches the ground level. The Minister also called for Jan Bhagidari in implementation of initiatives like the Jal Jeevan Mission, Namami Gange, Swachh Bharat Mission (Grameen), and 'Jal Sanchay Jan Bhagidari' to achieve sustainable results. Mr Patil said that the five-day event provided a platform to learn from each other and jointly seek better solutions.

BYTE-CR PATIL

Minister of State for Jal Shakti V. Somanna said that water security brings safe and reliable drinking water for every household and covers sanitation, clean surroundings and proper management of waste water. The Minister highlighted that Jai Jeevan Mission has brought major changes in rural India by taking drinking water to the homes of billions of families. He underlined that protecting local water sources, recharging groundwater and planning for local water security must become a part of everyday approach. Mr Somanna further said that safe management of grey water and waste water is essential to protecting water sources and public health.

Minister of State for Jal Shakti Raj Bhushan Choudhary said that a developed India will require water systems that are efficient, reliable, safe and resilient. Mr Choudhary underlined that the real test of climate resilience lies in how effectively water systems perform under changing and uncertain conditions. Highlighting the initiatives of the Ministry, he said that Namami Gange has demonstrated an integrated approach to river regeneration, bringing together pollution abatement, ecological restoration, environmental flows and sustainable river management.

The 9th India International Water Week 2026 was held on the theme Climate Resilient Water Management. The event brought together governments, international and multilateral organisations, research and

academic institutions, industry, civil society, start-ups, innovators and young professionals. It provided a platform for policy dialogue, technology demonstration, knowledge exchange, networking, business tie-ups and new collaborations.

<><>CB/RISHU/SUPARNA/0511 HRS

S N DAS NP-II 25.09.2026

CHESS OLYMPIAD

In FIDE Chess Olympiad, reigning World Classical Chess Champion Dommaraju Gukesh secured a clutch win to help India beat overnight joint-topper Germany 2.5-1.5 in the nineth round of the men's Open section, moving up to second position in the standings. With this win, India roared back into title contention as they are in good position to challenge table toppers Uzbekistan for the title. In the crucial clash on table 2, R. Praggnanandhaa, Arjun Erigaisi and Nihal Sarin were held to draws on the first three boards before Gukesh secured the lone victory of the match against Germany.

In the women's section, B Savitha Shri's incredible run of seven successive wins came to an end but remained unbeaten after a draw against Karimova Guldona of Uzbekistan on the top table. Koneru Humpy was held by top Uzbek Afruza Khamdamova but Women's World Cup winner Divya Deshmukh and Ventika Agrawal won their games to secure a 3-1 win for India. The victory took them to 15 points from nine rounds as they shared the second spot with Kazakhstan and Mongolia. Armenia went down 1-3 to leaders China while Mongolia drew 2-2 with Kazakhstan.

<><>IANS/0245 HRS

S N DAS::AK NP-I 25.09.2026

PM - MANN KI BAAT

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday. It will be the 138th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

<><>SUPARNA/2230 HRS

SJ MP-II 26.09.2026

IRAN-HORMUZ REOPEN OFFER

Iran has offered to reopen the Strait of Hormuz and resume talks on its nuclear program in seven days if the United States lifts its naval blockade of Iranian ports, waives sanctions on Iranian oil sales and observes a ceasefire that would include Lebanon. Iranian Foreign Minister Abbas Araghchi detailed the proposal to reporters outside the U.N. Security Council, saying it would also restart stalled talks with the U.S. on Iran's nuclear program. The seven-day timeline will start as soon as the United States accepts this plan, he said.

Araghchi said initial steps would take about four to five days to complete, and the strait would be open on the sixth day. And on day seven, the talks with the U.S. will be started for the final deal on mutually agreed subjects, he said, referring to the nuclear program.

The White House said that U.S. officials are having positive and constructive conversations with mediators on the Iran war. There was no immediate comment on the proposal from Gulf Arab nations, although Saudi Arabia was skeptical of the latest push for a deal.

Iran's disruption of the strait - through which a fifth of the world's traded oil and gas transited before the war - has emerged as its main point of leverage. The effects have been felt far beyond the Middle East and posed political problems for President Donald Trump and his Republican Party ahead of November's midterm congressional elections.

<><>BIMAL/NET/ 0536 HRS

SJ::SUMIT MP-I 26.09.2026

NEPAL PM-UNGA SPEECH

Nepal Prime Minister Balendra Shah has called for the creation of a Himalayan Climate Resilience Mechanism, jointly led by Nepal, India and China, following devastating flash floods in the Himalayan region. Addressing the 81st session of the United Nations General Assembly in his maiden speech last night, Prime Minister Shah warned that a warming climate is destabilizing

the fragile Himalayan ecosystem. He proposed using the mechanism to share satellite data, technical expertise and early-warning information among the three countries. He said melting permafrost is weakening

mountain slopes beneath glaciers and increasing the risk of ice-rock avalanches, floods, landslides and other cascading disasters. He said, the recent disaster caused widespread devastation on both sides of the Nepal-China border, with floodwaters continuing downstream into India.

Mr Shah also expressed Nepal's deep gratitude to countries including Indian that provided assistance following the disaster. Nepal was hit by massive flash floods on 26th of last month, triggered by an ice-rock avalanche near the Nepal-Tibet border. The floods devastated towns and villages across northern and central Nepal. The disaster has claimed 1,452 lives, while between 4,700 and 6,000 people are still reported missing.

CB/SWATI/NET/0455